కర్నూలు | నంద్యాల వార్త

29 డిసెంబర్ 2025 సోమవారం పేజీలు 4

## భక్తుల సందడితో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు28, ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహానాలతో నిండుకున్నాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అంద జేస్తున్నారు. ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి కోలాహలం నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం ఆలస్యంగా సాగుతుంది. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.



## డిసెంబర్ 31న ఇంటివద్దే.. పెన్షన్ల పంపిణీ..!

**: మర్యాదపూర్వకంగా సేవలు అందించాలి**
**: ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ**





**కర్నూలు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** డిసెంబర్ 31వ తేదీన పింఛనుదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పెన్షన్ పంపిణీ అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో ఈ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1న పంపిణీ చేయాల్సిన పెన్షన్లను డిసెంబర్ 31వ తేదీనే పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో భాగంగా ఐవిఆర్ఎస్ ద్వారా పెన్షన్ పంపిణీపై లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరిస్తు న్నందున, ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెన్షన్ పంపిణీ సమయంలో లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇంటికే వెళ్లి పెన్షన్ అందేలా చూడాలని తెలిపారు. ఎంపీడీఓ, మునిసిపల్ కమిషనర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇతర సంక్షేమ శాఖల ద్వారా కూడా ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ జరుగుతున్నందున, ఆయా శాఖలు ఫిర్యాదులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణా రెడ్డి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ మాఫియాతో..
# ప్రజా పంపిణీ..నిర్వీర్యం..!




**ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం పట్ల లబ్ధిదారులలో అయిష్టత పెరుగుతుంది. సన్నబియ్యమే రుచికరం అన్న ధోరణిలో రేషన్ బియ్యాన్ని పక్కన పెడుతున్నారు. అదే అదనుగా దళారులు రేషన్ బియ్యాన్ని ఎల్లలు దాటించి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మరి ప్రభుత్వం సన్నబియ్యాన్ని రేషన్లో ఇస్తుందా... లేక లావు బియ్యాన్ని లబ్ధిదారులు తినడం అలవాటు చేసుకుంటారా... అనేది ప్రధాన అంశం. ఈ రెండింటి ఏదో ఒకటి జరిగితే తప్ప... రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టలు పడే అవకాశం లేదు. ఏది ఏమైనా రేషన్ బియ్యంతో కోట్లకు పడగలుతున్న దళారులు... వారికి అండదండలు అందిస్తూ అడ్డంగా దోచుకుంటున్న నాయకులు.. ఇక్కడ అక్కడ అనే తారతమ్యం లేకుండా రాష్ట్రమంతా విస్తరించి ఉన్నారు. ఈ రేషన్ మాఫియాను అరికట్టకపోతే... మొత్తం ప్రజా పంపిణీ వ్యవస్థనే నిర్వీర్యంగా మారుతుంది.**

- రేషన్ బియ్యాన్ని దారి మళ్ళిస్తున్న దళారులు
- అరికట్టడంలో ప్రభుత్వం విఫలం
- నాయకుల అండతో విస్తరిస్తున్న మాఫియా
- సన్న బియ్యానికి అలవాటు పడ్డ ప్రజలు
- రేషన్ బియ్యం పట్ల లబ్ధిదారుల్లో అయిష్టత



**ఆదోని విద్య.డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతి ఏటా బడ్జెట్లో సబ్సిడీ బియ్యం కోసం వేలకోట్లు వెచ్చిస్తున్న ఫలితం మాత్రం రావడం లేదు పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్ని చర్యలు తీసుకున్న బూడిదలు పోసిన పన్నీరే అవుతుంది. ఆదోని డివిజన్‌లోని పలు గ్రామాల నుంచి రేషన్ బియ్యం సేకరించి అక్రమంగా తరలిస్తున్నట్లు గత కొన్నేళ్లగా అధికారులకు తెలుసు. ఆదోని పట్టణంలో రేషన్ బియ్యం అక్రమ నిలువ కేంద్రాలు ఉన్నట్లు సమాచారం. కార్డుదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని బస్తాలుగా మార్చి కర్ణాటకలోని మిల్లులకు తరలించి అక్కడ రిసైకిలింగ్ చేసి, దొడ్డిదారిన ఇతర ప్రాంతాలకు, ఆదోనికి తీసుకొచ్చి మసూరి బియ్యం అని విక్రయిస్తున్నారు. కొద్దిమంది పెద్ద ఎత్తున ఈ అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు, రాజకీయ నాయకుల అండతో ఈ బియ్యం మాఫియా నడుస్తోందనే విమర్శలు ఉన్నాయి...

• వివరాలు 2లో

## మరో ఇద్దరిపై.. జిల్లా బహిష్కరణ..!

**: ఇప్పటివరకు మొత్తం ఐదుగురిపై జిల్లా బహిష్కరణ**





**కర్నూలు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మరో ఇద్దరిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షరీన్ నగర్‌కు చెందిన వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివ కుమార్ లపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. వడ్డే రేవంత్ కుమార్‌పై రౌడీషీట్ నంబర్ 387, వడ్డే శివ కుమార్‌పై రౌడీషీట్ నంబర్ 388 నమోదు అయి ఉన్నాయి. వీరిద్దరూ హత్యలు, దోపిడీలు, ఎస్సీ–ఎస్టీ వర్గాలపై దాడులు, జులుం, హత్యాయత్నం వంటి పలు తీవ్రమైన కేసుల్లో నిందితులుగా ఉన్నారు. పలు సందర్భాల్లో రిమాండ్‌కు వెళ్లినా వారి ప్రవర్తనలో మార్పు రాకుండా మరిన్ని నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదనల మేరకు, వీరి క్రిమినల్ చరిత్రను సమగ్రంగా పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లాలో చెడు నడత కలిగిన వారిగా గుర్తించి ఐదుగురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. వారు: వడ్డే రామాంజనేయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్ వడ్డే తులసి కుమార్ వడ్డే రేవంత్ కుమార్ వడ్డే శివ కుమార్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అధ్వాన్నంగా అప్పనపల్లె..
# చిన్నకంబలూరు.. రహదారి..!

- నివేదికలు పంపిన మండలస్థాయి అధికారులు
- ఏళ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకొని రహదారి
- అవస్థలు పడుతున్న రెండు గ్రామాల ప్రజలు

**రుద్రవరం, డిసెంబరు 28, ప్రభాతవార్తః** అప్పుడేప్పుడో 40సంవత్సరాల క్రితం వేసిన రహదారి అప్పటి నుండి ఇప్పటి వరకు అదే రహదారి వెంట రెండు గ్రామాల ప్రజలు గుంతమయం అయిన రహదారిలో రైతులు పడుతూ లేస్తు నానా అవస్థలు పడుతూ వ్యవసాయానికి పొలం పనులకు వెళ్తున్న దుస్థితి నాటి నుండి నేటి వరకు ఏ అధికారి ఆ రహదారి వైపు కన్నెత్తిచూడకపోవడంతో అప్పుడే వేసిన రహదారి నేడు గుంతలమయంగా మారి రోడ్డుకు ఇరువైపుల ముళ్ళపొదలు పెరిగి చిట్టడవిని తలపిస్తుండడంతో గ్రామస్థుల రాకపోకలకు తీవ్ర అవస్థలుపడుతున్న దుస్థితి అప్పనపల్లెలో చోటుచేసుకుంది. మండలంలోని అప్పనపల్లె గ్రామం నుండి చిన్న కంబలూరు గ్రామానికి వెళ్లె ప్రధాన రహదారి పూర్తి అధ్వాన్నంగా తయారై వ్యవసాయ రైతులకు, కూలీలకు, బాటసారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని గ్రామస్థులు తెలిపారు. వారు మాట్లాడుతూ గత 30సంత్సరాలపైనా ప్రభుత్వ అధికారులు మా గ్రామం నుంచి చిన్నకంబలూరు వెళ్లెందుకు దాదాపు 4 కిలోమీటర్ల మేర దూరంలో కంకర వేసి రస్తాను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా మా గ్రామం నుండి చిన్నకంబలూరు వెళ్లె రహదారి మారడం లేదన్నారు. మా ఊరి నుండి చిన్నకంబలూరుకు వెళ్లెందుకు రహదారి మరమ్మత్తులకు పలుమార్లు ఏళ్ళతరబడి అటు పాలకులకు, ఇటు అధికారులకు చెప్పినా ఇంతవరకు ఏ ఒక్కరు కన్నెత్తిచూడని పరిస్థితి వచ్చిందన్నారు. గ్రామస్థులు వారి అవసరాలు తీరు ్చకునేందుకు వెళ్లి ఇబ్బందులు పడి తిరిగి గ్రామానికి చేరుకోవాలన్నారు. అంతే కాకుండా మొన్న జరిగిన ఓటింగ్‌రోజు ఓట్లు వేసేందుకు అక్కడి వెళ్లాలంటే ఎన్నో అవస్థలు ఇబ్బందులు పడడం జరిగిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మాఊరు నుండి చిన్నకంబలూరుకు వెళ్లె రహదారికి మరమ్మత్తులు చేపట్టి ప్రజల అవసరాలను వారి ఇబ్బందులను అవస్థలను తీర్చాలంటూ కోరుతున్నారు.



## రోడ్లెక్కిన జనం.. చలించని ప్రభుత్వం..!

**: ప్రజాభీష్టంపై నీళ్లు చల్లిన సీఎం సమీక్ష**






**ఆదోని విద్య డిసెంబర్ 28 ప్రభాతవార్త :** పశ్చిమ ప్రాంతమైన ఆదోని పత్తికొండ ఆలూరు మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాలనుటీ కలిపి ఆదోని జిల్లా కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని సహేతకమైన కారణాలు చూపుతూ గత 40 రోజుల నుంచి జిల్లా సాధన సమితి వివిధ రూపాలలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది రాజకీయ పార్టీలు మేధావులు ప్రజాసంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నా ప్రభుత్వము నుండి ఎలాంటి చలనం రాలేదని వారు వాపోతున్నారు అలాగే ఆదోని మండలాన్ని రెండుగా విభజించి ఆదోని పెద్ద హరివనం కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని గత నవంబర్ నెల 25న నోటిఫికేషన్ విడుదల అయింది అయితే మండల కేంద్రానికి దాదాపు 40 కిలోమీటర్ల దూరం ఉన్న పెద్ద రివానాన్ని మండల కేంద్రం చేయడాన్ని ఆ మండలంలో విలీనం చేసే 16 గ్రామాల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు గత నెల రోజుల నుండి రస్తారోకోలు రిలే నిరాహార దీక్షలు ప్రజాప్రతినిధులు ఇళ్ళ ముట్టడి వంటవార్పు లాంటి నిరసన కార్యక్రమాలతో ఆదోని పట్టణం స్థానిక ప్రజాప్రతిని జిల్లా అధికారులు కానీ తమ గూడును పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు తాము ఇంత పెద్ద ఎత్తున నిరసనలు చేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని విమర్శిస్తున్నారు ఈ ఐదు నియోజకవర్గాలను కలిపి ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని తద్వారా వెనుకబడిన తమ ప్రాంతానికి విద్య వైద్యం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు అలాగే ఆశాస్త్రీయంగా మండలాలను విభజించి తమకు మరిన్ని కష్టాల ను సృష్టించవద్దని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకునే నాథుడే కరువయాడని గత 20 రోజుల నుండి ఈ 16 గ్రామాల ప్రజలు ప్రతిరోజు ఏదో రూపంలో నిరసనలు తెలియజేస్తున్న ప్రజా ప్రతినిధులు గాని అధికారులు కానీ పట్టించుకోవడంలేదని వాపోతున్నారు శనివారం నుండి గోనే హాల్ గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు ఇదిలా ఉండగా శనివారం సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్ ప్యంగా జిల్లాల రెవెన్యూ డివిజన్లో మండలాల పునర్విభజన సమీక్ష సమావేశం జరిపి వివిధ జిల్లా కలెక్టర్ల ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు ఆదోని మండలాన్ని రెండుగా విభజించాలని అభిప్రాయానికి వచ్చారు అయితే ఆదోని ఒకటి రెండు పెద్ద హరివనం లేక పెద్ద తుంబడ ము మండల కేంద్రాలుగా చేస్తారా అనేది స్పష్టత ఇవ్వలేదు ఈ సమావేశంలో కొత్త జిల్లా ప్రతిపాదనలేవి చర్చలోకి రానట్లు తెలుస్తుంది దీంతో ఈ సమస్యలు మళ్లీ మొదటికి వచ్చాయి ఈ పరిణామంతో ఆదోని ప్రాంత ప్రజలు 16 గ్రామా ల ప్రజలు భవిష్యత్ కార్యాచరణ పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది రాబోయే కాలా ల్లో ఈ ఉద్యమం ఎలాంటి మలుపులకు దారితీస్తుంది అని ప్రజలు అంటున్నారు

## ప్రజా సమస్యలపై వచ్చే వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**నంద్యాల డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారు ఆదేశించారు. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి గారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి గారు సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి వారి సమస్యలకు పరిష్కరించడం చూపడం జరిగింది. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది.. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి గారు సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## నల్లమలలో ..పెద్దపులుల.. మృత్యు ఘోష..!?

**: ఆడపులి వాటి పిల్లల ఆచూకీ ఎక్కడ..?**
**: పెద్ద పులుల వరుస మరణాలకు కారణాలు ఏవి**
**: పెద్ద పులుల సంరక్షణపై అటవీశాఖ ప్రత్యేక నిఘ**

**దేశంలోనే పెద్దపులలో అభయారణ్యంగా నల్లమల్ల అటవీ ప్రాంతం వివిధ రోడ్డు ప్రమాదాలలో వేటగాళ్ల ఉచ్చులలో వయసు మీద పడి ఆహారం తీసుకోలేక మృత్యు ఘోష పడుతున్న పెద్ద పులులు కనిపించకుండా ఎక్కడికి వెళ్తున్నాయి వాటి మన గడ ప్రశ్నార్థకంగా ఉందా అనే విషయాన్ని రహస్యంగా ఓ ఆడ పులి వాటి పిల్లలు ఎక్కడ ఉన్నాయ్ అంటూ అటవీశాఖ అధికారులు రహస్య అన్వేషణలు ప్రారంభించారు వన్య ప్రాణుల వేటగాళ్లు స్మగ్లర్లు పెద్ద పులులు వరుసగా మృతి చెందుతున్న పలు విషయాలపై ప్రత్యేక కథనం**



**ఆత్మకూరు డిసెంబర్28 ప్రభాతవార్త** నల్లమల పెద్దపులుల అభయరన్యంలో వాటి సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ శాఖ అధికారులను ప్రత్యేకంగా నియమించింది వన్యప్రాణుల సంరక్షణ అడవి సంపద ఆదాయ వనరులు సమకూర్చుకునే విధంగా..

• వివరాలు 2లో




# రేషన్ మాఫియాతో.. ప్రజా పంపిణీ..నిర్వీర్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేజీ బియ్యానికి రూ.39.35 భరిస్తుంటే, ద్విచక్ర వాహనాలపై వస్తున్న ముఠా, కార్డుదారుల నుంచి కేజీకి రూ.10 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేస్తోంది.

**ప్రజా పంపిణీ వ్యవస్థ పుట్టుపూర్వోత్తరాలు ఒక్కసారి పరిశీలిస్తే..**

మనదేశంలో 1943 బ్రిటిష్ సమయంలోనే మొట్టమొదటిసారిగా బెంగాల్లో తీవ్ర కరువు మూలంగా దాదాపు 30 లక్షల మంది చనిపోయారు. లక్షలాది మందికి చౌక ధరలకు తిండి గింజలు అందించాలని ఉద్దేశంతో బ్రిటిష్ ప్రభుత్వం ఈ విధానానికి నాంది పలికింది స్వాతంత్ర్య అనంతరం తొలిసారిగా 1955లో పార్లమెంట్ చట్టం ద్వారా దేశంలోని ప్రజలకు నిత్యవసరాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ చట్టాన్ని రూపొందించింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1960లో మొదటిసారిగా ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చింది ఈ ప్రజా పంపిణీ వ్యవస్థను కేవలం మైదాన ప్రాంతాల వారికి పరిమితమై ఉండేది 1983లో తొలిసారిగా ఎన్టీరామారావు చౌక దుకాణాల ద్వారా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి సంచలనం సృష్టించారు 1997లో ఈ పథకాన్ని మారుమూల గిరిజన ప్రాంతాల్లో కూడా అమలుకు నోచుకుంది కేవలం దారిద్ర రేఖకు దిగువనున్న వారికి మాత్రమే ఈ పథకం అమలు అయ్యేలా చట్టం చేయబడింది అయితే రాజకీయ పార్టీలు మాత్రం తమ గొప్పల కోసం దాదాపు 80 శాతం మందికి కార్డ్ల పంపిణీ చేసి ఈ ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వానికి గుదిబండ లాగా తయారు చేశారు ఇందులో ఉండగా రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం కిలో బియ్యానికి 29 నుండి30 రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుంది ఈ బియ్యం సేకరణ రైతుల నుండి కొన్ని మిల్లర్లకు లేవీ రూపంలో స్వీకరించి రాష్ట్రంలోని దాదాపు 29 7 94 రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తుంది ఏపీలో దాదాపు రెండు కోట్ల 7 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా కార్డులను మాత్రం దాదాపు రెండు కోట్లకు పైనే ఉన్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు ప్రతిపక్ష జీడిపి పెరుగుతుందని గొప్పలు చెప్పే రాజకీయ పార్టీలు ప్రతి ఏడాది కార్డుల సంఖ్యను పెంచుతూనే పోతుంది దీంతో ప్రభుత్వానికి తలకు మించిన భారం గా పరిణమించింది ప్రతి నెల 1.54 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం అవసరం పడుతుంది వీటిని రాష్ట్రంలోని వివిధ స్టాక్ పాయింట్ నుండి చౌక దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డులదారులకు మరియు 24.74 లక్షల మంది పిల్లల మధ్యాహ్న భోజనా పథకానికి మరో 50. 74 6 కిలోల అంత్యోదయ పథకాలకు పంపిణీ చేస్తున్నారు ఈ పంపిణీ భారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కావడంతో అధిక భారం రాష్ట్ర ప్రభుత్వం పై పడుతుంది ఈ క్రమంలోనే పేదల కోసం పంపిణీ చేసే రేషన్ బియ్యం అక్రమ రవాణా దారుల కన్ను పడి విచ్చలవిడిగా రేషన్ మాఫియా ఊడలు అందుకుంది రేషన్ మాఫియా ఒక పద్ధతి ప్రకారం గ్రామ గ్రామాన దళారులను నియమించుకొని లబ్ధిదారుల నుండి బియ్యాన్ని ఎనిమిది నుండి పది రూపాయలకు కొన్ని దళారు లతో 13 రూపాయల ప్రకారం కొనుగోలు చేసి ప్రతి నియోజకవర్గం లో సొంతంగా గోడౌన్లు ఏర్పాటు చేసుకొని సేకరించిన బియ్యాన్ని చెక్ పోస్ట్ అధికారులతో కుమ్ముక్కై లారీలలో మినీ లారీలలో రాష్ట్ర సరిహద్దులను దాటిస్తుంది కేరళ కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలకు వీటిని పంపి కోట్లలో సంపాదించుకొని అధికారులకు స్థానిక రాజకీయ నాయకులకు ముడుపుల రూపంలో కొంత మొట్ట చెబుతున్నారని విమర్శలు బలంగా ఉన్నాయి ఈ బియ్యాన్ని ఎక్కువగా కోళ్ల ఫారాలు వలస కూలీలకు అధిక ధరలకు మీ సొమ్ము చేసుకుంటున్నారు తమిళనాడులో కోయంబత్తూర్ సేలం కొలచి వంటి ప్రాంతాలలో ఈ రేషన్ బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నట్లు తెలుస్తుంది. అంతేకాక మొత్తం కాకినాడ విశాఖపట్నం తదితర ఓడరేవుల ద్వారా ఇటీవల విదేశాలకు కూడా ముఖ్యంగా ఆఫ్రికా దేశాలకు ఎగుమతి వరకు రేషన్ మాఫియా ఎదిగిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టులో పట్టుకున్న బియ్యం ఎపిసోడ్ తరువాత ఈ అక్రమ రవాణా పై పెద్ద ఎత్తున చర్చకు వచ్చింది శాసనమండలిలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోర్టుల ద్వారా దాదాపు 20504 కోట్ల విలువ చేసే బియ్యం విదేశాలకు తరలుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా చాలా చోట్ల స్టాక్ పాయింట్ల నుండి బియ్యం నేరుగా రేషన్ మాఫియా కేతువు వెళుతుందని విమర్శలు బలంగా ఉన్నాయి. ఈ అక్రమ లకు అధికారుల రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. ఈ అక్రమ రవాణా ఆగాలంటే అర్హులైన వారికి మాత్రమే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి. ముఖ్యంగా మిట్ట ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు చిన్న చన్నకా రైతులకు కార్డ్లు ఇవ్వడం ద్వారా కొంతవరకు ఈ అక్రమ రవాణా అరికట్టవచ్చు.. అర్హులై ఉండి రేషన్ బియ్యాన్ని వినియోగించని వారికి నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టాలి చౌక దుకాణాల ద్వారా అన్ని నిత్యవసర సరుకులు దొరికేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకొని బజారులో అధికంగా రేట్లు ఉన్న పప్పు దినుసులకు వంట నూనెలకు సబ్సిడీని వర్తింపజేస్తే కొంతవరకు పేద ప్రజలకు ఉపశమనం కలుగుతుంది. ప్రభుత్వ లక్ష్యము నెరవేరుతుంది అంతే కాకుండా ఈ తెల్ల రేషన్ కార్డులను అనేక ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి చేయడంతో ప్రజలు తెల్ల రేషన్ కార్డు పట్ల ఆసక్తి చూపుతున్నారు. గృహ నిర్మాణాలకు విద్యార్థుల స్కాలర్షిప్ల కొరకు ఉచిత వైద్యం కోసం పింఛన్ మరికొన్ని పథకాలకు రేషన్ కార్డు తో నిమిత్తం లేకుండా చేయడం కూడా మంచి ఫలితాన్ని ఇస్తున్న ఇస్తాయని మేధావులు అంటున్నారు. కొన్ని కఠినమైన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోకుండా ఉదాసీనంగా ఉంటే రేషన్ మాఫియా ను అరికట్టడం అసాధ్యం గానే కనిపిస్తుంది రేషన్ రేషన్ మాఫియా అరికట్టడానికి ఎన్ని సీట్లు వేసిన ఎన్ని సాంకేతిక త ను ఉపయోగించుకున్నా ఫలితం శూన్యం..

# పవర్ గ్రిడ్ ఆగడాలను అరికట్టండి



**ఆలూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనేకుర్తి గ్రామంలోని రైతులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తూ వారి భూములను కారు చౌకగా తీసుకునే ప్రయత్నం చేస్తున్న పవర్ గ్రిడ్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం మనేకుర్తి గ్రామంలో ఉన్న సారవంతమైన భూములను పవర్ గ్రిడ్ కంపెనీకి ఇచ్చేది లేదని కలెక్టర్, ఆర్.డి.వో లకు పదేపదే విన్నవించిన ఏ మాత్రం పట్టించుకోక పోవడం సరైన పద్ధతి కాదని గ్రామంలో సాగుకు పనికిరాని భూములు ఉన్నాయని వాటిని రైతులు స్వచ్ఛంధంగా ఇస్తామని ముందుకు వచ్చిన సారవంతమైన భూములలో పవర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల మధ్య అనైక్యతను ఆసరాగా చేసుకొని కారు చౌకగా రైతుల భూములను కొట్టేయాలని చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా గ్రామాలలో భూములను నమ్ముకొని జీవిస్తున్న రైతాంగాన్ని ఒక్కసారిగా పవర్ గ్రిడ్ యాజమాన్యం పదేపదే ఒత్తిడి చేయడం వలన రైతులు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారన్నారు. ఇప్పటికైనా మండల రెవిన్యూ అధికారులు సాగుకు పనికిరాని బంజర భూములలో పవర్ గ్రిడ్ నిర్మాణం చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. రైతులను ఫోన్ల ద్వారా వేదింపులు చేస్తూ మీ భూములు ఇవ్వాలని లేక పోతే భలవంతంగా నైనా మీ భూములలో పవర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని బెదిరిస్తున్న పవర్ గ్రిడ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, కృష్ణ, ఈరన్న, చిన్న ఆంజనేయ, దేవేంద్ర,ప్రకాష్, ఆగలూరి దేవన్న పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై



**తుగ్గలి, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
నేర ప్రవృత్తికి స్వస్థి పలికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జొన్నగిరి ఎస్సై సి.మల్లికార్జున తెలి పారు. ఆదివారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు నేరనియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లకు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకాలపాలకు పాల్పడితే తప్పని సరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో దస్తగిరి స్వామి ఉరుసు



**తుగ్గలి, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోతికొండ గ్రామంలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్దలతో దస్తగిరి స్వామి ఉరుసు ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాముల విజయ్, టిడిపి నాయకులు శ్రీనువాసులుగౌడ్, డీలర్ అయ్యన్న, రామనాథ్, రవికుమార్, నారాయణ తదితరులు దస్తగిరి స్వామి దర్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అలాగే వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఉరుసు సందర్భంగా నిర్వాహకులు గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భంధోబస్తు నిర్వహించారు.

# 17వ రోజుకు చేరుకున్న ఆలూరులో రిలే దీక్షలు




**ఆలూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరుతు ఆలూరులో జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం జరిగిన దీక్షలో సిపిఐ నాయకులు రామాంజనేయులు, ఎర్రిస్వామి,చంద్రకాంత్‌రెడ్డి, చాల గోపాల్, సిద్దలింగ, రాముడు, కాంతారావ్,రవికుమార్, పెద్ద ఈరన్న, నాగరాజు కూర్చున్నారు. వీరికి సంఘీబావం తెలుపుతు జేఏసీ నాయకులు కత్తి రామాంజనేయులు, ఎల్లప్ప మాట్లాడుతు ఆదోని జిల్లా సాధన కోసం ఎంత వరకు అయిన పోరాటం చేస్తామని రిలే దీక్షలు తీవ్రతరం చేస్తామని ఇప్పటికైన కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదోని జిల్లాగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

# పత్తికొండలో విధ్యుత్ అధికారుల తనిఖీలు



**పత్తికొండ, డిసెంబరు 28, ప్రభాతవార్త :**
పట్టణంలో మరియు గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న విధ్యుత్ బిల్లుల బకాయిలను పర్యవేక్షిస్తున్నారా లేదా అని ఆదోని ఈఈ రాంమోహాన్, పత్తికొండ ఏడిఈ ఎన్.మోహాన్, ఏఈ మహేశ్వర్‌రెడ్డి, ఏఏఓ హుస్సేన్‌గౌడ్ ఆదివారం పరిశీలించారు. పెండిగ్‌లో ఉండిన వినియోగదారుల దగ్గరికి వెళ్ళి బకాయిలపై ఆవేర్నెస్ కలిగించి తప్పని సరిగా వెంటనే బకాయిలు చెల్లించి సహాకరించాలని తెలిపారు. అనంతరం కిందిస్థాయి విధుయత్ సంభంధించిన పోల్ టు పోల్ లైన్మెన్లు బకాయిలు తప్పని సరిగా వసూలు చేయాలని, కేంద్ర రాష్రట ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు చేయాల్సి ఉందన్నారు. వీధుల్లో విధ్యుత్ సమస్య ఉన్నప్పుడు వెంటనే పరిష్కారిస్తే బిల్లులు వసూలు అవుతాయన్నారు. వ్యవసాయ బోరు కింద వ్యవసాయం చేసుకునే రైతుల నుండి కూడా ఎలాంటి సమస్యలు ఎదురు కాకుండా చూడాలని, రైతులకు సరైన సమయంలో అవగాహన కల్పించి రైతులతో సత్స సంభంధాలు బాగస్వాములు కావాలని వారు సూచించారు. రైతుల నుండి గాని వినియోగదారుల నుండి గాని ఎలాంటి ఫిర్యాదులు గాని రాకూడదని ఈఈ కిందిస్థాయి ఉద్యోగులకు సూచించారు.

# ఏపి సెపక్ తక్రా టీంకు క్రీడా దుస్తులు పంపిణీ

**నందికొట్కూరు,డిసెంబరు 28,ప్రభాతవార్త:** పంజాబ్ లోని పగ్వారాలో జనవరి 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరగనున్న జూనియర్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సెపక్ తక్రా టీంకు ఆదివారం శ్రీనవనంది పాఠశాల మైదానంలో పాఠశాల చైర్మన్ మరియు రాష్ట్ర సెపక్ తక్రా సంఘం ఉపాధ్యాక్షులు బి.శ్రీధర్, సెపక్ తక్రా అసోసియేషన్ ఇండియా అధ్యక్షులు శ్రీనువాసులు చేతుల మీదుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, కాళ్ళూరి శివప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# నల్లమలలో ..పెద్దపులుల.. మృత్యు ఘోష..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** అడవి సంపద ఆదాయ వనరులు సమకూర్చుకునే విధంగా అటవీ శాఖ అధికారులు నల్లమల్ల అడవిలో పరిపాలన కొనసాగించాల్సి ఉంటుంది వేటగాళ్ల స్మగ్లర్ల కదలికలపై ప్రత్యేక నిగా ఉంచి అడవి సంపదను కాపాడుకునే విధంగా ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలోనే నల్లమల్ల అడవుల్లో జాతీయ రహదారులపై వివిధ రకాల ప్రమాదాలపై పెద్ద పులులు మృత్యు ఘోష పడుతూనే ఉన్నాయి గడిచిన మూడు నెలల్లోనే దాదాపుగా పదుల సంఖ్యలో పెద్ద పులులు వాటితో పాటు చిరుత పులులు పులి పిల్లల ఆచూకీ కనిపించకుండా అడవిలో మాయమవు తున్నాయి ఇటీవల కాలంలో నల్లమల అడవుల్లో ఓ ఆడ పులి మూడు పులి కూనలు కనిపించకుండా మాయమైన విషయంపై అటవీశాఖ అధికారులు అప్రమత్తమై వాటి ఆచూకీ కోసం నల్లమల్ల అంతా జల్లెడ పట్టినట్లు సమాచారం సిబ్బంది నిర్లక్ష్య లోపమా లేక అడవిలో ఏమి జరిగినా ఉన్నతా ధికారులకు ఎందుకు తెలపాలి అనే దీమాన అనే విషయంపై నేటికీ అంతు చికడం లేదు వరుసగా మృత్యు ఘోష పడుతున్న పెద్దపులుల సంరక్షణపై అటవీ శాఖ అధికారులు ఎందుకు మోనం పాటి స్తున్నారు పులుల మరణానికి కారణాలు నాలుగు రకాలు నల్లమల అడవిలో పెద్ద పులుల సంతతి అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో కొందరు వేటగాళ్లు అడవిలో పెద్దపులులను టార్గెట్ చేస్తూ ఉచ్చులు వేస్తూ పెద్దపులి మృతి చెందుతున్న విషయం అధికారులకు అందరికీ తెలిసిన విషయమే..

**నల్లమల్లలో పెద్దపులిని కాపాడుకోవడం ఎలా :**

వన్యప్రాణుల వేటగాళ్లు అడవిలో తిరిగే కొందరితో కొత్త పరిచయాలను ఏర్పరచుకొని వారికి కావాల్సిన డబ్బు ధనం ఎరవేస్తూ వారితో కలిసి స్నేహపురివికంగా ఉంటూ ఎక్కువ శాతం వేటగాళ్లు పెద్దపులి స్థావరాలను గుర్తించి, నీటి చెరువులు, కుంటలు, విశాల వాహనదారులు, ఎంచుకుంటారు వారికి అనుకూలంగా ఉన్న ప్రదేశం ఎన్నిక చేసి వారికి కావాల్సిన జంతువులను వేటాడే విధానం అవలంబిస్తారు వాటిలో ఒకటి అటవీ శాఖ అధికారుల కదలికలు గమనించి వేటగాళ్లు స్మగ్లర్లు, తదుపరి చర్యల నిర్ణయం కట్టుబడి ఉంటుంది దానికి తోడు స్థానిక వ్యక్తులతో ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ వ్యాపారాలతో చేతులు కలిపి వన్యప్రాణుల వేటను కొనసాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు దీనికి అభయరణ్యం గ్రామాలకు చెందిన వ్యక్తుల సహకారం కోసం వేచి చూసి వారికి కావాల్సిన అడ్వాన్స్ చెల్లిస్తారు, ఒప్పందం కుదరక వారికి వాహన సదుపాయం సమయానికి భోజనం వసతులు కల్పిస్తారు ఒకవేళ ఎవరైనా అటవీ శాఖ అధికారులు అనుమాన స్పదంగా పట్టుకొని కేసులు పెట్టి జైలుకు పంపిస్తే వెంటనే బెయిల్ పై వచ్చే విధంగా ఖరారు చేసుకుంటారు ఆర్థికపరమైన లాభాలు ఉండడంతోనే వేటగాళ్లకు స్థానికులు ఆకర్షితీలు అవుతున్నారు.

**అభయారణ్యంలో వేటగాళ్ల దృష్టి పెద్దపులులపైనే...!?**

మహానగరాల నుంచి దేశవ్యాప్తంగా అత్యధికంగా పెద్దపులిని టార్గెట్ చేసే ప్రమాదకరమైన రాష్ట్రాలు కొన్ని మాత్రమే ఉన్నాయని చెప్పవచ్చు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క చట్టం ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద పులుల అభయారణ్యంలో వేటగాళ్ల టార్గెట్ వీటిపైనే ఉంటుంది ప్రముఖ రాష్ట్రాలలో పులిగోరు లక్షల్లో ధర ఉంటుంది వీటితోపాటు వాటి చర్మం ద్వారా లక్షల రేటు ఉంటుంది ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర హర్యానా గుజరాత్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అధికంగా వ్యాపారాలు కొనసాగిస్తారు ఎక్కువ శాతం వేటగాళ్లతోనే స్థానిక ఉండే కొందరు వ్యక్తులు ఇలాంటి వ్యాపారులకు అకర్షితులు అవుతారు నల్లమల లో మారువేషంలో అటవీ శాఖ అధికారి వేటగాళ్లకు స్మగ్లర్లకు దడలే ఒకప్పుడు నల్లమల అడవి సంపద పెద్దపులుల సంరక్షణ కోసం అటవీశాఖ ఉన్నతాధికారి మారువేషంలో తిరుగుతూ వేటగాళ్లకు, స్మగ్లర్లకు దడలు పుట్టించారు ప్రస్తుతం ఆ అధికారి మళ్లీ తిరిగి అదే నల్లమల అడవుల్లో పెద్దపులుల అభయరన్యంలో ఉన్నతాధికారిగా ఉంటూ స్మగ్లర్లు, వేటగాళ్ల కదలికలు, ఉద్యోగుల పనితీరుపై ఎప్పటికప్పుడు మారువేషంలో తిరుగుతూ అడవిలో సమాచారం వచ్చిన మరుక్షణమే ఆ ప్రదేశానికి వెళ్లి స్వయంగా ఆ అధికారి ఆ ప్రాంతాన్ని పరిశీలన చేసి స్మగ్లర్లు వేటగాళ్లు వేసే ఉచ్చులను అంచనాలు వేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు ఒకప్పుడు నల్లమలలో విధులు నిర్వహించారు ఇప్పుడు అలాగే విధులు నిర్వహిస్తున్నారు స్మగ్లర్లకు వేటగాళ్లకు హెచ్చరికలు చేస్తూ ఫీల్డ్ లో అన్ని రకాల చర్యలు తీసుకుంటూ ఇప్పటికీ అదే పంజా.. అదే పంతంతో అధికారి మారువేషంతో తిరగడం ప్రారంభించారు.

# గోనెగండ్లలో బస్‌సెల్టర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి



**గోనెగండ్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్‌సెల ్టర్‌లో నెలకొన్న పలు సమస్యలను ఆర్‌టీసీ అధికారులు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పారీ ్ట నియోజవర్గ కన్వీనర్ కాశీంవలి,గోనెగండ్ల మండల అధ్యక్షుడు గోనెగండ్ల కాశీంవలి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ కోరారు.ఆదివారం ఎమ్మిగనూరు ఆర్‌టీసీ డీపో మేనేజర్ మద్దిలేటినాయుడుకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల బస్‌సెల్టర్‌లో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు బాత్‌రూమ్స్,తాగునీటి కోళాయిలు లేక పోవడంతో మహిళలు,వృద్దులు ,పిల్ ్లలు చాల ఇబ్బందులు పడుతున్నారని బస్‌సెల్టర్‌లో ప్రయాణికులు కూర్చోడానికి కూడా కనీస సౌకర్యాలు కూడా లేవని వారు ఆరోపించారు.ప్రభుత్వాలు మారుతున్నా నాయకులు మారుతున్న గోనెగండ్ల ప్రయాణికుల కష్టాలు మాత్రం మారడం లేదన్నారు.ఇప్పటికైన అదికారులు సులబ్ కాంపెక్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉసేని, రఫీ, దస్తగిరి,కార్యకర్తలు పాల్ ్గన్నారు.

# కూటమీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ది సాధ్యం



**గోనెగండ్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వంతోనే గ్రామీణా ప్రాంతాలు అభివృద్ది చెందుతున్నాయని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు,హెచ్ కైరవాడి సహకర సంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి,మండల కార్యదర్శి రాజేష్ అన్నారు. హెచ్ కైరవాడి గ్రామం నందు రూ.30లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్న హెల్త్ సెంటర్‌కు నాయకులు ఆదివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే కూటమీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెలుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణచౌదరి,ఎస్సీ సెల్ మండల నాయకుడు పెద్దయ్య, అబుబకర్, నైమురాజు,రాంపురం రఫీక్, రమేష్‌నాయుడు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్ ్గన్నారు.

# కొండను త్రవ్వి ఎలుకను పట్టిన సామాజిర తనిఖీ అధికారులు

**పత్తికొండ, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పాత పనులకే వర్క్ చేసిన అధికారులు. పత్తికొండ మండలంలో రూ.18 కోట్ల పనులు జరగగా సామాజిక తనిఖీ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి రూ. 9వేలు రికవరీ చేశామని చెప్పడం చూస్తే వారు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. బహిరంగ సభలోనే ఒక అధికారి పాత పనులకు పని చేసినట్లు వర్క్ ఆర్డర్‌లో ఉన్నాయన్నారు. రూ.18కోట్లు పని జరిగితే రూ.9 వేలు రికవరీ చేయడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరి వాటా వారికి వస్తే చాలు అంటూ ఏ పనులు కూడా చేపట్టకుండా బిల్లులు పెట్టుకుంటున్నారని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న అధికారులు జేబులు నింపుకుంటున్నారే తప్ప ఎక్కడ పనులు చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొన్ని ఫారెస్టు భూముల దగ్గర పనులు చేసి దొంగ బిల్లులు పెట్టుకొని జేబులు నింపుకుంటున్నారు. మండలంలో టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్, ఏపివో సోషల్ అడిట్ రికవరీ చేసే వాళ్ళు కూడా కుమ్ముక్కు అవుతున్నారని తెలిసింది. పత్తికొండ మండలంలో రూ.18 కోట్ల పనులు ఎక్కడ ఎప్పుడు చేశారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికి సంభంధించిన అధికారులను పూర్తిగా విచారణ చేసి అలాగే విజిలెన్స్ అధికారులపై విస్తృతంగా సోదాలు చేయాలని ప్రజలు, ప్రజా సంఘాలు. యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అంకిరెడ్డిపల్లె, ఇటిక్యాల గ్రామాల్లో పేకాటరాయుళ్లు అరెస్టు

**కొలిమిగుండ్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త ః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో వెటర్నరీ ఆసుపత్ర వద్ద పేకాట ఆడుతున్న 6 మందిని అరెస్టుచేసి వారి వద్ద వున్న రూ.1100 స్వాధీనం చేసుకొని పేకాట కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా ఆదివారం ఇటీక్యాల గ్రామంలో పెద్దమ్మగుడి ఎదురుగా ఉన్న లెబర్ ఫ్యాక్టరీలో పేకాట అడుతున్న 7 మందిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ.1500లు స్వాధీనం చేసుకొని 7 మందిపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు తెలిపారు.

# ఇటీక్యాలలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన టీడీపీ నాయకులు



**కొలిమిగుండ్ల, డిసెంబరు 28, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఇటీక్యాల గ్రామానికి చెందిన సారెడ్డి శంకర్‌రెడ్డి, బాలవెంకటరెడ్డిలు లబ్దిదారులకు ఇటీక్యాల గ్రామ టీడీపీ నాయకుడు తోట శివారెడ్డి రూ.20,500ల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం వైద్యసహాయం పొందిన ఇద్దరిని ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్ ్థితులను, వారి యోగ క్షేమాలను వారిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినందుకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# పట్టుదలతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సౌజన్య




**అవుకు రూరల్, డిసెంబరు 28, ప్రభాతవార్తః**
అవుకు మండలంలోని సంగపట్నం గ్రామానికి చెందిన దళిత మహిళ సౌజన్య పేద కుటుంబంలో నుండి అనేక కష్టాలకు, నష్టాలకు వోర్చి పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధించింది. నిరుపేద దళిత కుటుంబంలోపుట్టిన తప్పెట పెద్దరాముడు వరదమ్మ దంపతుల కోడలు సౌజన్య ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం పెట్టుకుంది. పట్లుదలతో ఎన్ని కష్టాలున్నా కాకినాడలోని శ్యాం కోచింగ్ సెంటర్‌లో చదివి కానిస్టేబుల్ ఫలితాల్లో 120 మార్కులతో ఎంపికయ్యారు. భార్యకు కానిస్టేబుల్ ఉద్యోగం రావడంతో తప్పెట సుధాకర్ హార్షం వ్యక్తంచేశారు. అలాగే గ్రామస్థులు తమ గ్రామంలో కానిస్టేబుల్ ఉద్యోగం రావడంతో హార్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వారం సిద్ధం



**నందికొట్కూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామములో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు స్వామివారిని నూతనంగా వైకుంఠ ద్వారం నుండి దర్శించు కునేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. వైకుంఠ ద్వార దర్శనం మోక్ష మార్గం. ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాత జి.తులసీరెడ్డి మరల స్వామివారిని వైకుంఠం ద్వారం నుండి భక్తులు దర్శించుకునేందుకు అదనంగా స్థలం ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతేకాక స్వామివారి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడంతో తొలిసారిగా స్వామివారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఈ నెల 30 నుండి జనవరి 10వ తేదీ వరకు వైకుంఠ ద్వార ఉత్తర దర్శనం చేసుకోవచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వార దర్శరనం చేసుకోవాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# నూతన సంవత్సరమురోజు మొక్కలు, నోట్ పుస్తకాలతో పండుగ చేద్దాం..!




**నంద్యాల, డిశంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి :** వచ్చే ఏడాది నూతన సంవత్సరము జనవరి 1 తేదిన బొకేలు, పూలందడలు కాకుండా వాతావకణ పరిరక్షణకోసం మొక్కలు, నాటడము, విద్యార్థులకు కోసం నోట్ పుస్తకాలు ఇస్తు పండుగ చేద్దామని రాష్ట్ర న్యాయ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్,కలెక్టరు రాజకుమారి, జేసి కార్తీక్, డిఅర్ఓ రాంనాయక్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా మొక్కలు నాటే వాల్‌పోస్టులను మంత్రి ఫరూక్ అవిస్కరించారు. అనంతరము అయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకనలు మొక్కల, విద్యాసామాగ్రి ద్వారా జరుపుకుందామని మంత్రి కోరారు. పూలదండలు, బొకేలు కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే,మొక్కలు విద్యా సామాగ్రి ద్వారా మాత్రమే వేడుకలు జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు చేతనైనన్ని మొక్కలు, విద్యా సామాగ్రి తో రావాలని పిలునిచ్చారు. సేకరించిన మొక్కలను జూనియర్ యూత్‌రెడ్ క్రాస్ ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలల్లో నాటడము జరుగుతుందని అలాగే విద్యాసామాగ్రి ప్రభుత్వ పాఠశాల్లో చదివే పేద విద్యార్థులకు అంద చేయడము జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్‌చైర్మన్ దస్తగిరి, సెక్రటరీ మరియు జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అదికారి శ్రీకాంతరెడ్డి కోశాదికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్‌భాష పాల్గొన్నారు.

## కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహణ




**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవాన్ని వడ్డేశ్వరం క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించింది. 2025 విద్యా సంవత్సరానికి చెందిన 5,000 మందికి పైగా అండర్‌గ్రాడ్యుయేట్, పీజీ, డాక్టరేట్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. భారత జాతీయ విజ్ఞాన అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ వినోద్ కె. సింగ్ ముఖ్య అతిథిగా, టాటా మెమోరియల్ సెంటర్ గ్రామీణ అవుట్‌రీచ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపాద్ బనవల్లి గౌరవ అతిథిగా హాజరయ్యారు. 184 మంది డాక్టరల్ స్కాలర్స్, 700 మందికి పైగా పీజీ, 4,500 మందికి పైగా యూజీ విద్యార్థులు పట్టాలు పొందారు. అకాడమిక్ ప్రతిభకు గుర్తింపుగా 44 మందికి గోల్డ్, 40 మందికి సిల్వర్ మెడల్స్ అందజేశారు. చాన్సలర్ ఈ.ఆర్. కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, విద్య అనేది సమాజానికి విలువ సృష్టించేందుకు ఉపయోగపడాలన్నారు. వైస్ చాన్సలర్ డా. జి. పార్థసారథి వర్మ విద్య, పరిశోధన, నాయకత్వంపై యూనివర్సిటీ నిబద్ధతను వివరించారు. స్నాతకోత్సవం ఆనందోత్సాహాలు, గర్వభావాలతో విద్యార్థులు, కుటుంబ సభ్యులమధ్య విజయవంతంగా ముగిసింది.

## పోలీసుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**కర్నూలు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** పోలీసు సిబ్బందిలో ఉత్సాహం, ఐక్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో కర్నూలు ఎపిఎస్పీ 2వ బెటాలియన్ మైదానంలో సివిల్, ఏఆర్, ఎపిఎస్పీ పోలీసు జట్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరు అధికారులు స్వయంగా మైదానంలోకి దిగి క్రికెట్ ఆడి సిబ్బందిని ఉత్సాహపరిచారు. సివిల్, ఏఆర్ పోలీసుల జట్టుకు కర్నూలు జిల్లా ఎస్పీ కెప్టెన్‌గా వ్యవహరించగా, ఎపిఎస్పీ పోలీసుల జట్టుకు ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఉత్కంఠభరితంగా జరిగిన ఈ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఎపిఎస్పీ 2వ బెటాలియన్ జట్టు విజేతగా నిలవగా, కర్నూలు జిల్లా పోలీసుల జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో ఉండే పోలీసు సిబ్బందికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తాయని తెలిపారు. శారీరక దృఢత్వం, ఆరోగ్యం మెరుగుపడేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. గెలుపు–ఓటములు సహజమేనని, ముఖ్యంగా జట్టు భావన పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ మాట్లాడుతూ, ఏడాది పొడవునా బందోబస్తు విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం పెంపొందించేందుకు ఈ తరహా క్రీడా కార్యక్రమాలు అవసరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే సిబ్బంది ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాబు ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు ఎస్.ఎం. భాషా, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సివిల్, ఏఆర్, ఎపిఎస్పీ, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్



**పత్తికొండ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే పీడి యాక్ట్ ఓపెన్ చేస్తామని పత్తికొండ ఎస్ ఐ రామదాసు రౌడీ షీటర్లను హెచ్చరించారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీ షీటర్ లను పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించుకొని ఎస్ ఐ రామదాసు కౌన్సిలింగ్ ఇచ్చారు. వారితో మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలిగి మద్యానికి దూరంగా ఉండి, ఎలాంటి క్రిమినల్ యాక్టివిటీస్ లో పాల్గొనకుండా రౌడీ సీట్ నుండి బయటపడాలన్నారు. మీ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.

## నాగేశ్వరావు మృతి సిఐటియుకు తీరని లోటు




**పత్తికొండ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరావు ఈరోజు ఉదయం కర్నూలు నందు అనారోగ్యంతో మృతి చెందినట్లు, ఆయన మరణం సీఐటీకి తీరనిలోటు అని సిఐటియు పత్తికొండ మండల కార్యదర్శి ఎం రవిచంద్ర అన్నారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నాగేశ్వరరావు ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ నాగేశ్వరావు ఎస్ఎఫ్ఐ , డివైఎఫ్ఐ, సిపిఎం,, సిఐటియు నాయకులుగా వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. నాగేశ్వరావు గారు తన అధ్యాపక వృత్తిని వదిలి ప్రజాసేవకు ఆకర్షితులై పార్టీకి చేసిన సేవలు ఏనలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పెద్ద కాశన్న, సిపిఎం, డివైఎఫ్ఐ పార్టీల నాయకులు రామాంజనేయులు,దుగ్గెన్న, డి. అల్లిపిర, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు చంద్ర, చిన్న హుస్సేన్, ఆటో కార్మికులు పాల్గొని నివాళులు అర్పించారు.

## లక్ష్మీ జనార్ధనస్వామికి ఘనంగా ధనుర్మాస పూజలు



**ఆదోనిలీగల్, డిసెంబరు 28, ప్రభాతవార్త;** ధనుర్మాసం సందర్భంగా ఆదివారం శ్రీ నగరేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మి జనార్ధనస్వామి వారికి ధనుర్మాసం పూజలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో



శ్రీ లక్ష్మీ జనార్ధ్నస్వాముల వారికి క్షీరాభిషేకం, పంచ ద్రవ్యాలతో అభిషేకం, గంధంతో అభిషేకం, లక్ష్మి అష్టోత్తరపూజ, విష్ణు సహస్ర నామం, గోదాదేవి పశురాలు, గోవింద నామాలు భక్తులచే పారాయణం, 120 మంది దంపతులచే లక్ష పుష్పార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా పురవీధుల్లో పల్లకి ఉత్సవం జరిగింది. అయ్యవారి, అమ్మవారి కోసం పూలబుట్టలతో మహిళలు పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహర్‌రావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## నేరప్రవృత్తికి స్వప్తి పలికి గౌరవంగా బ్రతకండి



**నంద్యాల, డిశంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ అదేశాలమేరకు జిల్లానేర నియంత్రణ శాంతి భంద్రతల పరిరక్షణ లో బాగంగా జిల్లావ్యాప్తంగా పోలీసులు రౌడా షీటర్లకు నేరచరిత్ర గలవారికి వరి పోలీసు స్టేషన్‌ల పరిదిలో కౌల్సింగ్ ఇస్తు సత్యప్రవర్తనతో మెలుగు చెడుకు స్వప్తి పలిలి సమాజములోగౌరవంగా బ్రతకాల చెప్పారు. అదివారము జిల్లా వ్యాప్తంగా పోలీసులురౌడీ షీటర్లకు కౌల్సింగ్ ఇచ్చారు. వారు మాట్లాడుతూ మీరు జీవిస్తున్న విదానము జీవనోపాది చేస్తున్న వృత్తులపై అరాతీశారు. అసాంఘికచట్ట వ్యతిరేక కార్యాకలాపాలో పాల్గొన్న రాదని మీపై నిరంతరము నిఘా ఉంటుందని పోలీసు మాటలు వినకుండా చట్ట వ్యతిరేక కార్యాకలాపాలల్లో పాల్గొంటే తప్పనిసిరగా చట్టం ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడము జరుగుతుందని పోలీసు అదికారులు హెచ్చరించారు.

## గుండెపోటుతో డీలర్ లక్ష్మన్న మృతి



**దేవనకొండ, డిసెంబరు 28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండకు చెందిన డీలర్ బత్తిన లక్ష్మన్న(52) ఆదివారం గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఛాతిలో నొప్పి రావడంతో కర్నూలులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డీలర్ లక్ష్మన్న మృతి పట్ల టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివప్రసాద్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంచి నాయకుడిని కోల్పోయామని వాపోయారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 28, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు విశాఖపట్నం వాస్తవ్యులు ఎ.శిరిష్‌కుమార్ అనుదాత రూ.1,00,117/-ల విరాళమును పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## మార్పు తెచ్చుకోక పోతో బ్రతికినంత కాలం రౌడీషీటరే



**కోవెలకుంట్ల, డిశంబరు 28, ప్రభాతవార్త :** పాత జీవితమునకు స్వప్తి పలికి క్రొ జీవితములోకి అడుగులు పెట్టడానికి శ్రమించక మారడానికి యత్నించక పోతు బ్రతికినంత కాలం రౌడీ షీటర్లే నని కోవెలకుంట్ల సర్కిల్ ఇంస్పెక్టరుల హనుమంతునాయక్ అన్నారు.జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ అదేశాల మేరకు సర్కిల్ పరిదిలో ఉన్న రౌడీషీటర్లకు కౌల్సింగ్ ఇచ్చారు. ఈసందర్భముగా గతంలో వారు చేసి అసాంఘిక కార్యాకపాలపై అరాతీశారు అనంతరము వారిని ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ రుతువుల, మారుతున్నాయి, మనుషులు మారుతున్నారు. సంవత్సరాలు కూడా దొర్లిపోతున్నాయి అలాంటిది మీరు మీ ప్రవర్థనను మార్చుకోక అలాగే పాత జీవితములోనే కొనసాగుతుంటేమేము ఏమి చెయ్యలేము మీరు బ్రతికిఉన్నంత కాలం ఇలా రౌడీ షీటర్లుగా ఉంటారని చెప్పారు.అలా కాకుండా మేము అందరి లాగా జీవించాలనుకుంటే ఇదే మంచి తరుణము మారి సమాజములోఅందరి లాగేస్వేచ్ఛగా జీవించాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యస్‌ఐలు మల్లికార్జునరెడ్డి ధనుంజయ్ రమణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం

**– తహసీల్దార్ లక్ష్మీనారాయణ**



**హాలహర్వి, డిసెంబరు 28, ప్రభాతవార్త;** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మాచనూరు, కొక్కరచేడు, బేవినహాల్, శ్రీధర్‌హాల్, సాకిబండ గ్రామాల రైతులకు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కల భూములు నిషేధిత భూములను క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా పట్టా భూములు ప్రభుత్వ భూములుగా ఆన్‌లైన్‌లో నమోదు అయ్యి ఉంటే వాటిని మార్పులు చేసి పట్టా భూములుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వోలు లింగప్ప, నాగరాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో జిల్లా స్థాయిలో ఎఫ్ఆర్ హైస్కూల్‌కు ఫస్ట్ ప్రైజ్



**దేవనకొండ, డిసెంబరు 28, ప్రభాతవార్త;** అబాకస్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయిలో జరిగిన పోటీ పరీక్షల్లో ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించినట్లు కరస్పాండెంట్ పి.రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు బి.ఉచ్చీరప్పలు తెలిపారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణం నలంద జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వీరు గెలుపొందినట్లు తెలిపారు. వేదిక్ మ్యాథ్ ్స లో ఎస్.సాదిక్ అలీ ఫస్ట్ ప్రైజ్ సాధించారని వారు తెలిపారు. అలాగే అబాకస్ సీనియర్ లెవెల్‌లో ఫస్ట్ ప్రైజ్ ఎస్.రెహనా సాధించినట్లు వారు చెప్పారు. అబాకస్ స్టార్ లెవెల్‌లో బి.దర్శన్ అనే విద్యార్థి కూడా ఫస్ట్ ప్రైజ్ సాధించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో ఎఫ్ఆర్ హైస్కూల్‌కు మూడు బహుమతులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు ఎస్ఎండీ బాషా, పి.శ్రావణి, పరమేశ్, ఈ.హేమలత, బద్రునీషా పాల్గొన్నారు.

## జనవరి 1న ముత్యాల గంగరాజుస్వామి కసాపురం పాదయాత్ర

**– ముత్యాలమ్మవ్వ వారికి ప్రత్యేక పూజలు**



**మద్దికెర, డిసెంబరు 28, ప్రభాతవార్త;** గుంతకల్ జి.కొట్టాలలోని ముత్యాలమ్మవ్వపేటలో వెలిసిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మవ్వకు ఆదివారం ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తుల సమస్యలను ఆలయ ప్రధాన పూజారి అడిగి తెలుసుకున్నారు.

**– జనవరి 1న ముత్యాల గంగరాజుస్వామి కసాపురం పాదయాత్ర**

కొత్త ఏడాది జనవరి 1వ తేదీన గుంతకల్ జి.కొట్టాలలోని ముత్యాలమ్మవ్వ ఆలయం నుంచి ఆంజనేయస్వామి వేషధారణలో ముత్యాల గంగరాజుస్వామి పాదయాత్రగా కసాపురం ఆంజనేయస్వామి ఆలయంకు వెళ్తున్నట్లు తెలిపారు. భక్తులు ఆంజనేయస్వామి జెండాను చేతపట్టుకుని పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆంజనేయస్వామి వేషధారణలో రాతిగుండు ఎత్తి తన భక్తిని గంగరాజుస్వామి చాటుకోనున్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని, శుభం చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

## మహానందిలో ప్రముఖుల పూజలు



**మహనంది,, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మహానందీశ్వరస్వామి వారి సన్నిధిలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. ఆదివారం సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, తెలంగాణ ఆర్డీఐ కమిషనర్ పివి శ్రీనివాసరావులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో మహానందికి వచ్చారు. వీరికి దేవస్థానం ఏఈవో మధు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల వేదాశీర్వచనం మధ్య ఏఈవో మధు కండువాతో సన్మానించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. వారి వెంట సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, నీలకంటేశ్వర్‌రాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, సుబ్బారెడ్డి ఉపాల్గొన్నారు.

## ఈనెల 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు



**రు ద్రవరం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని కొండమాయపల్లె వెలగలపల్లె పొలిమేరలో వెలసిన శ్రీలక్ష్మీగోదాదేవి సమేత శ్రీవాసాపుర వేంకటేశ్వరస్వామి ఆలయంలో మరియు మండల పరిధిలోని వైష్ణవ క్షేత్రాల్లో ఈనెల 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్న అయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారా దర్శనం, కళ్యాణోత ్సవం నిర్వహిస్తున్నామన్నారు. 29న సోమవారం అర్థరాత్రి 12 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు అలంకరణ, ఉత్తరద్వారం నుండి ప్రత్యే పూజా దర్శనం ప్రారంభం అవుతుందన్నారు. వాసాపుర వేంకటేశ్వర ఆలయంలో ఉదయం 10 గంటలకు కళ్యాణోత ్సవం నిర్వహించడం జరుగుతుందని అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వ్యాఖ్యాత శ్రీమన్‌ధీవి హైగ్రీవాచార్యులు వారిచే వెంకటేశ్వరస్వామి క్షేత్రవైభవం ప్రవచనాల ఉంటాయన్నారు. మధ్యాహ్నం కోలాటకార్యక్రమం ఉంటుందని ఉదయం భక్తులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే శ్రీదొర్విచెంచలక్ష్మీ నరసింహాసా ్వమి ఆలయంలో తెల్లవారుజామున 3 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజకార్యక్రమాలు ప్రత్యేక అలంకరణ ధూపదీప నైవేద్యకార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు జిల్లా నలుమూలల నుండి వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొని విజయవంతం చేయాలని అయా ఆలయాల నిరా ్వహకులు కోరారు.

## కొండెక్కిన చికెన్ కోడి ధరలు

**రుద్రవరం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాల్లో నిత్యావసర ధరలు సామాన్యుడికి భారంగా మారాయి. కూరగాయల ధరలతో పాటు మాంసం ధరలు కూడ భారీగా పెరిగాయి. ముఖ్యంగా చికెన్ ధర కేవలం వారంలోనే రూ.50లు పెరిగి ప్రస్తుతం మార్కెట్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.300 మార్కు దాటింది. స్కిన్ చికెన్ రూ.270లుగా ఉండడంతో మాంసం ప్రియులు బెంబేలు ఎత్తుతున్నారు. ఇటు చికెన్‌తో పాటు గుడ్ల ధరలు కూడ భారీగా పెరగడంతో సామాన్యులకు ఇబ్బంది కలిగిస్తుంది. రిటైల్ మార్కెట్‌లో ఒక గుడ్డుధర రూ.10లకు చేరుకోవడంతో సామాన్యులకు కార్తీకమాసం ముగిసినప్పటి నుండి డిమాండ్ పెరగడంతో ధరలు క్రమ క్రమంగా పెరగడం వస్తుండడంతో వచ్చేనెల సంక్రాంతి ఉండడంతో అప్పుడు కిలోచికెన్ ధర రూ.300 నుంచి రూ.400వరకు చేరే అవకాశం ఉంటుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

## ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి రుణపడి ఉంటాం..!

**– సొసైటీ చైర్మన్ రాఘమ్మ**



**మంత్రాలయం, డిసెంబరు 28, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి, టీడీపీ పార్టీకి రుణపడి ఉంటామని కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్, టీడీపీ జిల్లా కార్యదర్శి రాఘమ్మ అన్నారు. ఆదివారం తనను నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడంతో రాఘవేంద్రరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడంతో పార్టీలో మరింత బాధ్యతగా, పార్టీకి నమ్మకంగా పని చేస్తానని రాఘమ్మ తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డిని ఘనంగా సన్మానించారు. టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పవన్‌కుమార్, లింగప్ప, గోపాల్, నారాయణ పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు 50 వేలు విరాళం



**బనగానపల్లె, డిసెంబర్ 28, ప్రభాత వార్త :** మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి కడప జిల్లా వాస్తవ్యులు గుర్రం గంగయ్య కుమారుడు గుర్రం కమలాకర్ ధర్మపత్ని రమాదేవి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 50,000/ రూ చందాను ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చకులకు అందచేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గూడూరులో గుర్తు తెలియని శవం లభ్యం



**గూడూరు, డిసెంబర్ 28, ప్రభాత వార్త :** పట్టణంలో నీ కర్నూలు రహదారి గుడిపాడు గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని శవం లభ్యమయింది వ్యవసాయ పొలం సమీపంలో దుర్వాసన వస్తుండడం గమనించిన రైతులు వెళ్లి చూడగా గుర్తు తెలియని శవం కనబడింది సమీప రైతులు గూడూరు పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు ఈ మేరకు ఎస్సై రాజకులయప్ప తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉందని ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజాకుల్ల యప్ప తెలిపారు.

## కూలీలు కడుపుకొడుతున్న యంత్రాలు

**– వలసలు వెళ్తున్న కూలీలు**

**మద్దికెర, డిసెంబరు 28, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలో అత్యధికంగా సాంకేతిక యంత్రాలతో రైతులు పంట కోత చేస్తుండడంతో అనేకమంది కూలీలు యంత్రాలు మా కడుపు కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉపాధి కల్పించకపోతే మా బతుకుల వలసబాటేనని వారు అన్నారు. విబిజీరామజి పథకాన్ని తొందరగా అమలుపరచాలని వారు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన పెరవలి విద్యార్థులు



**మద్దికెర, డిసెంబరు 28, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని పెరవలి గ్రామంలో సన్‌రైజ్ స్కూల్ విద్యార్థులు అబాకస్ జోనల్ లెవెల్ కాంపిటీషన్‌లో విజయం సాధించి రాష్ట్రసా ్థయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ రవిశేఖర్ ఆదివారం తెలిపారు. సన్‌రైజ్ స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థులు నాలుగు స్థానాల్లో స్టేట్‌కి ఎంపికయ్యారు. ఈ పల్లవి అబాకస్ లెవెల్-5లో ఛాంపియన్ మరియు విజువలేషన్ లెవెల్-1లో కూడా నిలిచారు. కె.నందకిషోర్ లెవెల్-5లో 2వ స్థానంలో, పి.నభిన లెవెల్-4లో 2వ స్థానంలో నిలిచి ఎంపిక కావడం జరిగింది. ఈ ప్రతిభ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## దేవునిచేత ఎన్నుకోబడినది జేసు తిరుకం

**– రెవరెండ విన్సెంట్**



**ఆదోనిలీగల్, డిసెంబరు 28, ప్రభాతవార్త;** దేవుని చేత ఎన్నుకోబడిన, ప్రకటించబడిన కుటుంబమే తిరు కుటుంబమని, ఆ కుటుంబం ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు ఉంటాయని ఆదోని సెయింట్ అంతోని అనాథాశ్రమ సహాయకులు విన్సెంట్ అన్నారు. ఆదివారం దివ్య బలిపూజను సమర్పించి, జేసే తిరుకం పండగను ఘనంగా కొనియాడారు. తిరుకుటంబం అనగా అన్యోన్యత, ఆప్యాయతలు కలిగిన కుటుంబమన్నారు. దేవుని నిబంధనల ప్రకారమే ఆ తిరు కుటుంబంలో సంతోషం, ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు కలిగి ఉంటాయన్నారు. ఒకరికొకరు అర్థం చేసుకునే మనస్తత్వం కలిగి ఉండడం తిరు కుటుంబమం యొక్క లక్షణాలని వివరించారు.

## స్పెషల్ క్యాంపులతో భూ సమస్యలు పరిష్కారం

**– తహసీల్దార్ సుదర్శనం**



**దేవనకొండ, డిసెంబరు 28, ప్రభాతవార్త;** భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్పెషల్ క్యాంపులతో పరిష్కారమవుతాయని తహసీల్దార్ సుదర్శనం అన్నారు. సా ్థనిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గుండ్లకొండ, నల్లచెలిమల, జిల్లెడబుడకల, 30న పి.కోటకొండ, చెల్లెలచెలిమల, 31న తెర్నెకల్, పాలకుర్తి గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భారతీయ సనాతన ధర్మం అందరికి అనుసరనీయం

**– శంకరానంద గిరిస్వామి**




**బేతంచెర్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త:** భారతీయులు అనుసరిస్తున్న సనాతన ధర్మం అన్నివర్గాలకు అనుసరనీయమైందని శ్రీశ్రీశ్రీశంకరానంద గిరిస్వామిజీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా భారీ సంఖ్యలో మహిళలు, హిందువులు హాజరయ్యారు. వారినుద్దేశించి ఆర్ఎస్ఎస్ ప్రతినిధి పినాకపాని స్వామిజీ ఇతర ప్రతినిధులు మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం ఆర్ఎస్ఎస్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకుంటుందన్నారు. హిందువులు అత్యంత ప్రాధాన్యత కలిగిన సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలను కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలు అయిన బాల బాలికలకు అలవర్చాలన్నారు. హిందూత్వం అనేది మతం కాదని మానవజీవన శైలి అని బాలబాలికలకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈకార్యక్రమంలో వడ్లమూరి నాగేశ్వర్‌రావు, మాతాజీ, లక్ష్మీరంగయ్య, శివయ్య, నాగమధుసూదన, కిలారి రామతిమ్మారెడ్డి, జగనప్ప, అంగడి ప్రసాద్, వారాల రాముడు, లోద్ద రామమద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**పాములపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** పాములపాడు మండలం కంబాలపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అమీర్‌బాషకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల వివవరాల మేరకు తాంద్రపాడు గ్రామానికి చెందిన అమీర్ బాషా ఆత్మకూరు నుండి మోటార్‌సైకిల్‌పై తాంద్రపాడుకు వెళ్తుండగా కంబాలపల్లిగ్రామం వద్ద ముందుగా వెళ్తున్న ఎద్దుల బండిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పాములపాడు ఎస్ఐ తిరుపాలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రజారోగ్యం.. మరింత బలోపేతం

- రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి I నుంచి "మీ ఇంటికి..మీ డాక్టర్"
- వైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులు, డ్రైవర్ పోస్టులకు ఆహ్వానం : జిల్లా కలెక్టర్

**నంద్యాల, డిసెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజారోగ్య వ్యవస్థ మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. నంద్యాల జిల్లాలోని గూడెంలలో నివసిస్తున్న నిరుపేద చెంచు గిరిజన కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో "మీ ఇంటికి మీ డాక్టర్" కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రెడ్‌క్రాస్‌సొసైటి జిల్లా అధ్యక్షురాలు జి రాజకుమారి ఆదివారం తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖ ఆద్వర్యంలో న్యూఢిల్లికి చెందిన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఫౌండేషన్ (ఆర్‌ఈసీ ఫౌండేషన్) ఆర్థిక సహాకారంతో నంద్యాల జిల్లాలో అమలు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. వచ్చేఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రాష్ట్రశాఖ అధ్యక్షులు గవర్నర్ చేతుల మీదుగా ఈప్రాజెక్టను అధికారికంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టును జిల్లాలో రూ.1.20 కోట్ల వ్యయంతో మూడు సంవత్సరాల పాటు అమలుచేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా చెంచు కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు మొబైల్ హెల్త్ క్లినిక్స్ ద్వారా ఇంటి వద్దకే ప్రాధమిక వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ సమన్వయంతో మొబైల్ హెల్త్ క్లినిక్స్‌ను నిర్వహించి ప్రజారోగ్య వ్యవస్థ మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ప్రాజెక్ట పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. మాత శిశు మరణాలను తగ్గించడం, సంక్రమణ వ్యాధుల నియంత్రణ, ప్రాజెక్ట పరిధిలోని ప్రాంతాల్లో నూరుశాతం టీకాల కవరేజ్ సాధించడం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన వైద్య పర్యవేక్షణ అందించడం వంటి అంశాలపై దృష్టిసారించనున్నట్లు ఆమె వివరించారు. ఈమొబైల్ హెల్త్ క్లినిక్ నిర్వహణ నిమిత్తం, డాక్టర్, నర్సు, ఫార్మసిస్టు, డ్రైవర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల



నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

**పోస్టుల వివరాలుః**

**డాక్టరుః** ఎంబిబిఎస్/ఎండి పూర్తిచేసి ఉండాలి నెలవారి వేతనం-80,000, నర్సుః జిఎన్‌ఎం/బిఎస్సీ నర్సింగ్ అర్హత నెలవారి వేతం రూ.25,000, ఫార్మసిస్టుః బి ఫార్మసీ/డిప్లొమో ఇన్ ఫార్మసీ పూర్తిచేసి ఉండాలి వేతనం రూ.18000, డ్రైవర్ః హెవి వాహనాలు నడిపేందుకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు, కనీసం ఐదు సంవత్సరాల అనుభవం తప్పనిసరి నెలవారి వేతనం రూ.18000 అసక్తి గలవారు తమ బయోడెటాతో కూడిన ధరఖాస్తులు రెడ్‌క్రాస్‌నంద్యాలఅర్థడేట్‌జిమెయిల్.కం. ఈమెయిల్ చిరునామాలకు జనవరి 15, 2026లోపు పంపాలన్నారు.

# తుంగభద్ర గేట్ల మార్పిడి.. షురూ..!



- తొలుత 18వ గేటు మార్పిడి
- నెలకు ఎనిమిది గేట్లు మార్చాలని నిర్ణయం

**హాలహర్వి, డిసెంబరు 28, ప్రభాతవార్త;** తుంగభద్ర జలాశయం గేట్లు మార్పు పనులు ప్రారంభమయ్యాయి. తుంగభద్ర బోర్డు (టీబీ) అధికారులు నేతృత్వంలో ఈ పనులు కొనసాగుతున్నట్లు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు. గత ఏడాది ఆగస్టులో వరద ప్రవాహానికి తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేశారు. అనంతరం మొత్తంగా డ్యాం ఇతర క్రస్ట్ గేట్ల పనితీరును అంచనా వేసేందుకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ప్రత్యేకంగా ఏకే బజాజ్ నేతృత్వంలో సాంకేతిక నిపుణులు కమిటీని నియమించింది. ఆ బృందం డ్యాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి మొత్తం 33 క్రస్ట్ గేట్లు మార్చాలని సిఫారసు చేసింది. దీంతో గేట్లు మార్పునకు తుంగభద్ర బోర్డు గేట్లు మార్పునకు సంపూర్ణ ప్రణాళిక నిర్ణయించింది. 2026 జూన్ చివరి నాటికి మొత్తం గేట్లు మార్పు ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. నెలకు 8 గేట్లను అమర్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. దీంతో గేట్లు మార్పు పనులు ప్రారంభమయ్యాయి. అధికారులు తొలుత 18వ క్రస్ట్ గేటు ఏర్పాటును చేపట్టారు. 18, 20,



24 గేట్లకు సంబంధించిన ప్లేట్లను ఇప్పటికే తొలగించారు. 04, 11, 27, 28 గేట్ల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో 54 టీఎంసీల నీరు ఉంది. నీరు 40 టీఎంసీలకు తగ్గగానే పూర్తి స్థాయి పనులు చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**- తుంగభద్ర జలాశయం గేట్లు నిర్మాణం పనులు పరిశీలన**

తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ల నిర్మాణం పనులను ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ చీఫ్ సెక్రటరీ నరసింహామూర్తి ఆదివారం పరిశీలించారు. క్రస్ట్ గేట్ల నాణ్యత, తదితర అంశాలపై డ్యాం అధికారులతో చర్చించారు. 2026 జూన్ లోపు గేట్లు అమర్చడం పనులు పూర్తి అయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

: రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె డిసెంబర్ 28 ప్రభాతవార్త :** బనగానపల్లె పట్టణం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 91 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 41 లక్షల విలువైన చెక్కులు మంజూరయ్యాయి. వీటిని లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంలో బనగానపల్లె నియోజకవర్గంలో సి ఎమ్ ఆర్ ఎఫ్, మరియు ఎల్ ఓ సి ద్వారా 484 మంది లబ్ధిదారులకు రూ. 3.78 కోట్లు అందజేసమన్నారు.సి ఎమ్ ఆర్ ఎఫ్ కింద త్వరితగతిన లబ్ధిదారులకు సాయం అందేలా తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.చెక్కుల పంపిణీ అనంతరం వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

## మత సమరస్యానికి ప్రతీక ఉరుసు..!



**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మత సమరస్యానికి ఉరుసు ప్రతీక అని తాజుద్దీన్ స్వాములు వారు అన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఆటోనగర్ లో అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ 814 ఉరుసు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజుద్దీన్ స్వాములు వారు హజరై పలువురికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత భేదాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్ స్వాములతో పాటు అడ్వకేట్ సైఫుల్లా, ఆర్గనైజర్లు కె.జి.ఎన్ వెల్డింగ్ రెహమాన్ సలీం తదితరులు మరియు ఆటో నగర్ కార్మికులు పాల్గొన్నారు.

## దొడ్డిమేకల లో అభివృద్ధి పనులు ..!

: పైపులైన్ , కొత్త కుళాయిలు ఏర్పాటు..
: హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**పెద్దకడబూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలో దొడ్డిమేకల గ్రామంలో సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి ఆధ్వర్యంలో కొత్త పైపులై , కుళాయిలు వేస్తున్నారు ఆదివారం గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సర్పంచ్ చంద్రశేఖర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో వేసవి కాలం వస్తున్నందున గ్రామ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు పైప్లైన్ పనులు చేపడుతున్నామని అలాగే అవసరమైన చోట కుళాయిలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఎక్కడ కూడా నాణ్యత లోపించకుండ పకడ్బందీగా పనులు చేస్తున్నామన్నారు ఇప్పటికే ఆయా వార్డులో ప్రజలు విజ్ఞప్తి మేరకు రోడ్లు డ్రైనేజీలు వేయించడం జరిగిందని ఏ వార్డులోనైనా ప్రజలకు సమస్యలు ఉంటే తన దృష్టి తీసుకోరావాలని ఆయన కోరారు గ్రామ అభివృద్ధి కొరకు 15 ఫైనాన్స్ నిదులే కాకుండా ఎమ్మెల్యే , ఎంపీపీ, నిధులతో కూడా పనులు చేయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు పైప్లైన్ పనులు పూర్తి అయిన వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు కొత్త పైప్ లైన్ కుళాయిలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు



# చెక్‌బౌన్సు కేసులో.. ఉపాధ్యాయుడు అరెస్ట్..!

**కోసిగి, డిసెంబరు 28, ప్రభాతవార్త** చెక్ బౌన్సు కేసులో ఉపాధ్యాయుడు అరెస్ట్ అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..కోసిగి మండలంలోని సజ్జగుడ్డం గ్రామ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు తాను చేసిన అప్పులకు సంబందించి ఇచ్చిన చెక్ బౌన్సుకావడంతో ఆయనను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది..కాగా ఈ నెల 19వ తేదిన నందికొట్కూర్‌కు చెందిన పోలీసులు కోసిగికి వచ్చి ఆయనను అరెస్ట్ చేసి తీసుకెళ్లినట్లు సమాచారం..ఈయన గత కొంత కాలంగా విధులకు సక్రమంగా రాకపోవడంతో పాటు ఇటీవల జరిగిన స్కూల్ కాంప్లెక్సుకు కూడా హాజరు కాలేదని తెలుస్తోంది.. అయితే ఈ కాంప్లెక్సుకు ఎవరైన గైర్హాజరు అయితే అలాంటి ఉపాధ్యాయులపై విద్యశాఖ చర్యలు తీసుకుంటుందని పలుమార్లు విద్యాధికారులే హెచ్చరికలు జారీ చేసారు..కాగా అరెస్ట్ కాబడిన ఉపాధ్యాయుడు ఆ రోజు కాంప్లెక్సు మీటింగ్‌కు హాజరు కాకపోవడంపై మండల విద్యాశాఖ ఏ మాత్రం స్పందించక పోవడం విశేషం..మరి ఈయనపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో..

**మండల విద్యాధికారి వివరణ:**

సజ్జలగుడ్డం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చెక్‌బౌన్సు కేసులో అరెస్ట్ అయిన విషయంపై మండల విద్యాధికారి బాలయ్యను వివరణ కోరగా..చెక్‌బౌన్సు కేసులో సజ్జలగుడ్డం ఉపాధ్యాయుడు అరెస్ట్ అయినట్లు తనకు ఆలస్యంగా తెలిసిందన్నారు..కాంప్లెక్స్ మీటింగ్ కు సెలవు అడిగితే ఇవ్వలేదని తనకు చెప్పకుండా వెళ్లినట్లు తెలిపారు..కాగా ఈయన అరెస్ట్ అయిన విషయం అతని భార్య చరవాణి ద్వారా తనకు తెలపడంతో విచారించి వెంటనే ఈయనపై జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.. కాంప్లెక్సు మీటింగ్‌కు హాజరు కాకపోతే తప్పనిసరిగా శాఖపరమైన చర్యలుంటాయని తెలిపారు..

# కార్యకర్తలే పార్టీకి అసలైన అధినేతలు: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల డిశంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి** తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త ఒక అధినేతతో సమానమని, వారి కృషితోనే పార్టీ పటిష్టంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాలలోని మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ ప్రాణమని సాధారణ కార్యకర్తను కూడా గౌరవించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారిని గుర్తించి, గౌరవించుకోవడం మన బాధ్యతన్నారు. ఈ క్రమంలోనే పార్టీ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ



కనబరిచిన కార్యకర్తలను మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా అభినందించి, అవార్డులతో సత్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం గత 18 నెలల్లో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని ఆయన కొనియాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకొని వెళ్లాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ప్రభుత్వానికిప్రజలకు మధ్య వారధిలా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ పార్టీకి అభివృద్ధి కంటే "శవ రాజకీయాలు" చేయడమే వెన్నతో పెట్టిన విద్య అని మంత్రి విమర్శించారు. వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో సొంత పార్టీ కార్యకర్తలను ఏనాడూ పట్టించుకోలేదని. కానీ టీడీపీ ఎప్పుడూ కార్యకర్త సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని." ఆయన అన్నారు. సోషల్ మీడియా వేదికగా వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను, ఫేక్ వార్తలను కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ గ్రామల అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా.. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ప్రారంభం

- స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి



**బేతంచెర్ల, డిసెంబరు 28, ప్రభాతవార్తః** ఎర్రమల కొండల్లో ప్రకృతి సౌదర్యాల నడుమ మద్దులేరు సెలయేరు సమీపాన కొలువైన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీమద్దిలేటి నరసింహాస్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఆదివారం అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యంత్రస్థాపన, గోపూజ నిర్వహించారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి ముందుగా స్వామి అమ్మవార్లక మంగళవాయిద్యాల మధ్య పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. స్వామివారికి విశేష పూజల అనంతరం హనుమత్‌సేవా నిర్వహించారు. సాయంకాలం సహస్ర దీపాలం కరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎమ్మెల్యేకు వేదపండితుల ఆశీర్వచనం చేయగా, ఈవో రామాంజనేయులు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. నృత్యకార్యక్రమాలను భక్తుల కాలక్షేపం కోసం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎమె మ్మెల్యే ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై అధికారులతో అరాతీశారు. వివిధ సూచనలు చేశారు. అయా కార్యక్రమాల్లో ఉప



కమిషనరు మరియు ఈవో రామాంజనేయులు, మాజీ ఆలయ చైర్మన్ టీడీపీ మండల కనీ ్వనర్ యల్ల నాగయ్య, ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామి, వేదపండితులు జ్వాలా చక్రవర్తి, కళ్యాణ చక్రవర్తి, టీడీపీ నాయకులు వర్ధన్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 50 కుటుంబాలు.. టీడీపీలో చేరిక



- సాదరంగా ఆహ్వానించిన ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం, డిసెంబరు 28, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలో వైసీపీ షాక్ తగిలింది. వైసీపీ నుంచి 50 కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరాయి. వివరాల్లోకి వెళితే.. మంత్రాలయం టీడీపీ పార్టీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, మంత్రాలయం సొసైటీ చైర్మన్ మాస్ లీడర్ ఎన్.రామకృష్ణారెడ్డి సమక్షంలో మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి మండలం కందుకూరు గ్రామానికి చెందిన వైసీపీ నుంచి 50 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. కూటమి ప్రభుత్వ పాలనకు సీఎం చంద్రబాబునాయుడు విజనరీ నాయకత్వానికి మెచ్చి టీడీపీలోకి చేరుతున్నట్లు కందుకూరు నాయకులు, కార్యకర్తలు తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో నాయకులు నారాయణ, జగదీష్, రాజోలబండ రాజ్‌కుమార్, దేవేంద్ర, వారితో పాటు మొత్తం 50 కుటుంబాల వారు ఉన్నారు. వారికి పార్టీ కండువాలు వేసి టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, అందుకే రోజురోజుకీ టీడీపీ వైపు ప్రజలు ఆకర్షిలవుతున్నార న్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం, యువత భవిష్యత్తే లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతోందని, ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండలం నాయకులు ముత్తురెడ్డి, మండలాధ్యక్షులు పల్లిపాడు రామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ నర్సిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు జ్ఞానేష్, మాజీ జెడ్పీటీసీ తోవి రామకృష్ణ, సొసైటీ చైర్మన్ అయ్యన్న, అరివిలి వీరేష్, కందుకూరు గ్రామ టీడీపీ నాయకులు అయ్యన్న, రామిరెడ్డి, కృష్ణయ్య, దాన, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్ బాలుడు వీరంగం

**పాములపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్తః** పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామ సమీపంలోని ఆదివారం ఓ మైనర్ బాలుడు వీరంగం సృష్టించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరివేన గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడు ఎర్రగూడూరు గ్రామ సపంలోని వాటర్ స్కీం వద్ద మద్యం సేవిస్తుండగా అక్కడపనిచేస్తున్న వాచ్‌మెన్ వెంకటేశ్వర్లు మందలించడంతో వాచ్‌మెన్‌కు ఎదురుతిరిగాడు. దాంతో అక్కడే ఉన్న స్థానికులు ఆ బాలుని వద్ద ఉన్న బ్యాగ్ పరిశీలించగా టైర్ పంక్షర్లు వేసుకునే సుమారు 20 బోనోఫిక్స్ ట్యూబులు ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పాములపాడు ఎస్ఐ తిరుపాలు బాలునికి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మత్తుపదార్థాలకు మైనర్లు దూరంగా ఉండేవిధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి .



**కర్నూలు డిసెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## పేద రోగుల మనో ధైర్యం.. సీఎం చంద్రబాబు నాయుడు

: సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 40 లక్షలకు పైగా, 47 చెక్కులు బాధితులకు అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**కర్నూలు డిసెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా పేద రోగులు ఇబ్బంది పడకూడదని, ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక భరోసా కల్పించి ఆధుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నంద్యాల పార్లమెంట్ పరిధిలోని 47 మంది భాదితులకు, సుమారు రూ. 40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నేరుగా భాధితులకే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మనసున్న మా రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పేదలు ఆసుపత్రి లో వైద్యం తీసుకొని ఆర్థిక భరోసా కోసం తన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా పేదల ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేసి మీకు నేనున్నానన్న భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఋణం తీర్చుకోలేనిదన్నారు.

## లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు28, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## నేడు పక్కిరయ్యస్వామి ఉరుసు

**గోనెగండ్ల, డిసెంబరు, 28, ప్రభాతవార్త :** మండల వరిధిలోని నెరుడుప ్పల గ్రామంలో వెలసిన పక్కిరయ్యస్వామి ఉరుసు మహోత్సవం సోమవారం జరగనుంది.ఈ సందర్భ ంగా స్వామి వారి దర్గాను ప్రత్యేక రంగులతో విద్యుత్ దీపాలతో సుంధరంగా అలంకరించారు.సోమవారం స్వామివారి ఉరుసు,మంగళవారం జియారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూజారులు పక్కిరన్న,భీమన్న,మీరాసాహెబ్ తెలిపారు.ఉరుసు మహోత్సవంకు పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. అలాగే పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరుకానున్నారు.

